నిమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుకు టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో చంద్రబాబు పర్యటనలో రామానాయుడు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు రామానాయుడుచేత కేక్ కట్ చేయించి స్వయంగా కేక్ నిమ్మలకు తినిపించారు.

నిమ్మలకు కేక్ తినిపిస్తున్న చంద్రబాబు నాయుడు

బాలికలదే హవా

- పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినులు
- 13,362 మంది ఉత్తీర్ణత-65.93 ఉత్తీర్ణతా శాతం నమోదు
- బాలురు 61.79 శాతం, బాలికలు 70.2 శాతం ఉత్తీర్ణత
- నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 19
- ఏడు పాఠశాలల్లో ఉత్తీర్ణత నిల్
- 21వ స్థానానికి పరిమితమైన పశ్చిమ
- గతేడాదితో పోలిస్తే మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు. జిల్లాలో 7002 మంది బాలికలు, 6360 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 65.93 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించగా రెండు ప్రయివేటు, అయిదు ఎయిడెడ్ పాఠశాలల్లో ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు. ఈ నేపథ్యంలో జిల్లా 21వ స్థానానికి పరిమితమైంది. అయితే గతేడాది పరీక్ష ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించామని జిల్లా విద్యాశాఖాధికారులు అభిప్రాయపడుతున్నారు.

గతేడాది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. నూతన జిల్లా ఏర్పాటైన తర్వాత జిల్లాలో పరీక్షలు జరగడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేసి పగడ్బందీగా నిర్వహించారు. ప్రతి పాఠశాలలో పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. ఉపాధ్యాయులు సైతం ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపి ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేశారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి 17 వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 20,268 విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలో 20,268 మంది పరీక్షలకు హాజరవ్వగా 13,362 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ స్థానంలో 9998 మంది విద్యార్థులు, ద్వితీయ స్థానంలో 2291 మంది, తృతీయ స్థానంలో 1073 విద్యార్థులు నిలిచారు. మిగిలిన 6906 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. జిల్లావ్యాప్తంగా 65.93 ఉత్తీర్ణత నమోదైంది.

బాలికలదే పైచేయి

పరీక్షా ఫలితాల్లో బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 7002 మంది బాలికలు ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 10,293 మంది బాలురు, 9975 మంది బాలికలు పరీక్షలకు హాజరవ్వగా 6360 మంది బాలురు, 7002 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 61.79 శాతం, బాలికలు 70.2 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లావ్యాప్తంగా 65.93 శాతం ఉత్తీర్ణత సాధించారు.

19 పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత

జిల్లాలో 19 పాఠశాలల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యాశాఖ ప్రణాళిక, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇదిలా ఉంటే జిల్లాలో రెండు ప్రయివేటు పాఠశాలలు, ఐదు ఎయిడెడ్ పాఠశాలల్లో ఎవరూ ఉత్తీర్ణత సాధించలేదు.

గతేడాదితో పోలిస్తే మెరుగైన ఫలితాలు

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. గతేడాది ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాకు 26వ స్థానం లభించింది. ఈ ఏడాది నూతన జిల్లాలో 21వ స్థానం లభించింది. గతేడాది 56 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 65.93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చినట్లు గణాంకాలు చెప్పకనే చెబుతున్నాయి.



లంక భూములను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం

లంక భూముల్లో మట్టి తవ్వకాలను తక్షణం ఆపాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని ఏనుగువానిలంక పరిధిలో ఉన్న చించినాడ పేదలకు చెందిన గోదావరి లంక భూముల్లో మట్టిని అధికారులు జగనన్న ఇళ్ల స్థలాల కోసమంటూ ఇతర ప్రాంతాలకు తరలించడం తీవ్ర అన్యాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక లంకభూముల పోరాట నాయకులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుతూ లంక భూములను పరిరక్షించాల్సిన అధికారులే స్వయంగా దగ్గరుండి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హైకోర్టు కూడా మట్టి తవ్వకాలపై స్టే ఇచ్చినా స్థానిక తహశీల్దార్ రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారి అడ్డగోలుగా మట్టిని తరలించడం దారుణమన్నారు. చించినాడ ప్రాంతంలో ప్రజలకు పోరాటాలు, నిర్బంధాలు కొత్త కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల ఆధీనంలో ఉన్న భూముల్లో తక్షణం మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి, పేదల భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు కానేటి బాలరాజు, బాతిరెడ్డి జార్జి, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, విప్పర్తి నన్ని, బూసి రాజశేఖర్, మురాల రాజేష్, ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి భాస్కరరావు, తెన్నేటి స్టాలిన్, కోరం వెంకటేశ్వరరావు, ఐద్వా నేత కానేటి ప్రియాంక తదితరులున్నారు

కాసేపు ఎండ.. ఆపై వర్షం

రైతులతో వాతావరణం దోబూచులాట

ప్రజాశక్తి - ఆచంట

కొద్దిసేపు ఎండ.. గట్టుకు చేర్చిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టడం.. ధాన్యం బాగానే ఆరుతుందనుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురవడం ఈ ప్రాంతంలో పరిపాటిగా మారింది. వాతావరణ దోబూచులాటతో రైతులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తుండటంతో ఎండబెట్టిన ధాన్యాన్ని తడవకుండా చూసుకోవడం రైతులకు కత్తిమీద సాములా మారింది. కోతలు పూర్తికాని వరి చేలు ఈదురుగాలులు, భారీ వర్షాలకు నేలనంటుతున్నాయి. మండలం పరిధిలో దాళ్వా మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో అకాల వర్షాలు ప్రారంభమయ్యాయి. గత ఆరు రోజులుగా వీడకుండా వర్షం కురుస్తుండటం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఆరబెట్టిన ధాన్యం తడవకుండా కాపాడుకోవడం ఒక ఎత్తయితే, గోనె సంచుల కొరత మరింత సమస్యగా పరిణమించిందని రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు.

ధాన్యం రాసిపై బరకాలు కప్పుతున్న రైతులు

పెనుమంట్ర: మండలంలో శనివారం మధ్యాహ్నం వర్షం జోరుగా కురిసింది. ఉదయం నుండి సాధారణ వాతావరణం ఉన్నప్పటికీ మధ్యాహ్నం ఒక్కసారిగా కారుమబ్బులు కమ్ముకుని వర్షం కురిసింది. బ్రాహ్మణచెరువు, మార్టేరు సెంటర్, పొలమూరు, పెనుమంట్ర, మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, ఆలమూరు తదితర గ్రామాల్లో వర్షం జోరుగా కురిసింది.

ఉపాధిని దెబ్బకొట్టే విధానాలు ఆపాలి

ప్రజాశక్తి - అత్తిలి

కూలీలకు సంజీవని వంటి ఉపాధి హామీని దెబ్బకొట్టే విధానాలు ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి కూలీలే చరమగీతం పాడతారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తిరుపతిపురంలోని ఆరుదలకోడులో పని చేస్తున్న ఉపాధి కూలీలను ఆయన కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతియేటా వేసవిలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ప్రభుత్వం అదనంగా చెల్లించే వేసవి అలవెన్స్ సొమ్మును ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ఎంఎంఎస్ సర్వర్ సమస్యలతో కూలీలత పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా పలు ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే ఉపాధి పనులు కొనసాగించాలని వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 12న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంపన రాజు, మల్లుల పావని, వింజమూరి చంద్రకళ, ఉండ్రాజవరపు రాణి, గుడాల వరలక్ష్మి, పంపన జ్యోతి, చెల్లబోయిన దుర్గభవాని, దొంగ వెంకటేశ్వర్లు, మీసాల శ్రీనివాసు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ఉపాధి హామీ పరిరక్షణకు ఈ నెల 12న భీమవరం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు పిలుపునిచ్చారు. ఉపాధి పర్యటనలో భాగంగా శనివారం ఆయన రమేష్‌బాబుతో కలిసి కొత్తూరు గ్రామంలో పర్యటించి ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనుల్లో యంత్రాలు, కాంట్రాక్టులు నిషేధించాలని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కండెల్లి బాబూరావు, కె.రాజేశ్వరి, ఎ.కోటయ్య, తిరుమల దేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. మండలంలోని దగ్గులూరులో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. లంకలకోడేరులో శ్రీ సాయి పవన్ మోడరన్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం తూనికల యంత్రాలను 15 రోజులకు ఒకసారి చెక్ చేయించుకోవాలన్నారు. ఆర్‌బికెల్లో గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. రైస్ రీసైక్లింగ్ చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్‌మిల్లుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు, తహశీల్దార్ సిహెచ్.పెద్దిరాజు, ఎంపిడిఒ ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీ రామ రాజు, జెడ్.గాంధీబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండ : మంత్రి కారుమూరి

ఇరగవరం: వరి కోత పూర్తవ్వగానే వెంటనే ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఇరగవరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ కృష్ణా జిల్లా నుండి 10 లక్షల గోనెసంచులు వస్తున్నాయన్నారు. రైతులు మిల్లర్ల వద్దకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.శిరామప్రసాద్ పాల్గొన్నారు.

బలహీనంగా ఉన్న గట్లు పటిష్టపర్చాలి

పెనుగొండ: గోదావరి గట్టు బలహీనంగా ఉన్న చోట్ల వెంటనే పటిష్టపర్చాలని సిపిఎం నేతలు కోరారు. మండలంలో దొంగరావిపాలెం వద్ద జారుతున్న గోదావరి గట్టును నేతలు శనివారం పరిశీలించారు. 1986లో వచ్చిన వరదలను నేతలు గుర్తు చేశారు. తక్షణం గోదావరి గట్టు పటిష్టపర్చే పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, నేతలు ఎస్.వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, కప్పల రత్నరాజు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి విజయకేతనం

తణుకు: పది పరీక్షా ఫలితాల్లో తమ స్కూల్ టౌన్ ఫస్ట్ సాధించినట్లు మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాష్ రావు తెలిపారు. శనివారం స్కూల్ వద్ద జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఉత్తమ విలువలు కలిగిన క్రమశిక్షణతో విద్య అందించడం వల్లే మంచి ఫలితాలు సాధించగలుగుతున్నామని చెప్పారు. ఆర్.హేమశ్రీ 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌లో నిలిచినట్లు తెలిపారు. ఎవిఎల్.సాయిపవన్ 589 మార్కులతో రెండవ స్థానం, ఎ.తనూషా 583 మార్కులతో మూడో స్థానం, వి.కుమారివిజయ 581 మార్కులతో నాలుగో స్థానం, విఎన్.సత్యశ్రీ 580 మార్కులతో ఐదో స్థానం సాధించినట్లు వివరించారు. 580కి పైగా ఐదుగురు, 550కి పైగా 37 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. మొత్తం 212 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. స్కూల్ టాపర్‌గా నిలిచిన హేమశ్రీకి యాజమాన్యం రూ.36 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సిబ్బందికి డైరెక్టర్ ప్రకాష్ రావు అభినందనలు తెలియజేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ ప్రకాష్‌రావు

భీమవరం ఆదిత్య విద్యార్థుల హవా

భీమవరం రూరల్: పది పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయభేరి మోగించారని ఆదిత్య స్కూల్ డైరెక్టర్ డాక్టర్ లయన్ కృష్ణంరాజు తెలిపారు. స్కూల్లో జరిగిన అభినందన సభలో కృష్ణంరాజు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా పది ఫలితాల్లో అత్యధిక మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. 500 మార్కులకుపైగా 70 మంది విద్యార్థులు సాధించారన్నారు. జిఎస్‌డిఎస్.మేఘన 586, బిఎస్ఎన్ చైతన్యవర్మ 581, ఎస్‌కెవి.సత్యసాయి 586, సిహెచ్.నీలాసం జివిని, ఎన్.నవ్య 576 మార్కులు సాధిచారని తెలిపారు. ఆయా విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్స్ టి.శ్రీనివాస్, కెవి.సత్యనారాయణ, బి.యుగసుధ్, అల్లు దుర్గాంబ, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ కృష్ణంరాజు



నాగ జాహ్నవి, మహాలక్ష్మికి నగదు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం కుటుంబం

గొరగనమూడి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు హెచ్ఎం కుటుంబ సభ్యులు నగదు బహుమతి అందజేత

ప్రజాశక్తి - పాలకోడేరు

గొరగనమూడి స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన విద్యార్థి ఎన్.నాగజాహ్నవి 537 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానం, ఎస్ఎన్ఎస్.మహాలక్ష్మి 515 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేండ్ర వెంకటేశ్వరరావు కుమార్తె మౌనిక, అల్లుడు సురేంద్రన్, కుమారుడు శ్రీతేజ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేశారు. సర్పంచి గొట్టుముక్కల వెంకట శివరామరాజు (శివాజీ రాజు), తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పొన్నమండ బాలకృష్ణ చేతుల మీదగా విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పొలయ్య, గ్రామ పెద్ద మన్నె మహంకాళి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకొల్లు ఆదిత్య విజయభేరి

ప్రజాశక్తి - పాలకొల్లు

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆదిత్య స్కూల్ నుండి 100 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వంద మంది ఉత్తీర్ణత సాధించారని స్కూల్ డైరెక్టర్ ఎస్‌వి.రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ నమీరా 593 మార్కులతో టౌన్ ఫస్ట్‌గా సాధించిందన్నారు. ఎ.శివకార్తీక్, కె.జాహ్నవి 589 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఆర్ఎన్‌వి.అక్షయ్ 587 మార్కులు, ఎస్.లక్ష్మీ మహతి 586 మార్కులు సాధించారని తెలిపారు. 100 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 65 మంది 500కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. 32 మంది విద్యార్థులు 550పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ సిబ్బందిని ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎస్‌వి.రామనరెడ్డి, ప్రిన్సిపల్ ఎన్.అయ్యపురాజు అభినందించారు.

షేక్ సమీరా

శివ కార్మిక్

కె.జాహ్నవి

ఆర్ఎన్‌వి.అక్షయ్

హోలీ ఏంజెల్స్ విద్యార్థుల హవా

ప్రజాశక్తి - ఆచంట

పది ఫలితాల్లో కొడమంచిలిలోని హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కుక్కల రవికుమార్, ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదిలో 46 మంది విద్యార్థులకు గాను 42 మంది ఉత్తీర్ణత సాధించారని, తమ స్కూల్‌కు మండల వ్యాప్తంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో మెరుగైన ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

గుడాల గీత

కుడిపూడి ఏంజిల్స్

స్వాతిక

రైతుల ఇబ్బందులు పట్టవా

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆచంట

అకాల వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం హేయమైన చర్య అని, వారికి రైతుల ఇబ్బందులు పట్టవా అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని, నేలకొరిగిన పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గోనె సంచులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు కన్నీరు పెడుతుంటే ఎంఎల్ఎ, ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం పలుకరించకపోవడం దారుణమన్నారు. తక్షణమే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పితాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, మండల అధ్యక్షులు కేతా మీరయ్య, నాయకులు, బీరా నరసింహమూర్తి, గొడవర్తి శ్రీరాములు, తమ్మినీడి ప్రసాద్, నెక్కంటి ప్రభాకర్, తమ్మినీడి పృధ్వీకుమార్, వెంకటేశ్వరరావు, కేతా మురళి, ఆకుమర్తి మోహన్, గుబ్బల మాధవరావు, నేలపూడి రామ్మోహన్‌రావు, ఏడిద శ్రీను, కోల సత్యనారాయణ పాల్గొన్నారు.

పోడూరు: అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండలంలోని పండితవల్లూరు గ్రామంలో పంట నష్టపోయిన రైతులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట గణపతినీడి రామమోహన్, నామాల ఫణీంద్ర ఉన్నారు.

తడిచిన ధాన్యాన్ని కొనాలి: సిపిఎం

ప్రజాశక్తి - పెనుగొండ

తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చినమల్లం గ్రామంలో ఆయన పర్యటించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలోని పలుచోట్ల కల్లాల్లో తడిచిన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు టార్పాలిన్లు వెంటనే అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, రైతులు బొక్కా శ్రీనివాసరావు, పొదల రామకృష్ణ, బొక్కా మహాలక్ష్మి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: అకాల వర్షాలకు నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నేతలు కోరారు. ఆ సంఘం మండల కార్యదర్శి పాల్వూరి సత్యనారాయణ తడిచిన ధాన్యం రాశులను శనివారం పరిశీలించారు.

తడిచిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఉండి

తడిచిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని, రైతులకు పంట నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉండిలో అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని సిపిఐ నేతలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వ జాప్యం వల్ల రైతుల పంట వర్షాల బారిన పడిందన్నారు. టార్పాలిన్లు, గోనె సంచుల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు ఎం.సీతారాం ప్రసాద్, కలిశెట్టి వెంకటరావు, సనపల శ్రీనివాస్, పూసపాటి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - పాలకొల్లు

పది ఫలితాల్లో పాలకొల్లు లజపతిరాయపేట మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని స్కూల్ కరస్పాండెంట్ కెవి.కృష్ణవర్మ తెలిపారు. పామర్తి హారిక 600 మార్కులకు 585, పి.సుష్మిత 578 మార్కులు, సిహెచ్.సిరి 570 మార్కులు, బి.నిఖిల్ 570 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ సిబ్బందిని, ప్రిన్సిపల్ ఎస్‌విఎస్ ప్రకాశరావు, స్కూల్ డైరెక్టర్ చిలుకూరు కుమార్ అభినందించారు.

పామర్తి హారిక

ప్రయివేటు పాఠశాలల హవా

ప్రజాశక్తి - పెనుమంట్ర

పది పరీక్ష ఫలితాల్లో మార్టేరులోని విద్యార్థి స్కూల్ విద్యార్థిని ఇల్లా అక్షిత 578 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని స్కూల్ కరస్పాండెంట్ పడాల వెంకటరెడ్డి తెలిపారు. పెనుమంట్ర విజయ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని జి.రమ్య నళిని ద్వితీయ స్థానంలో నిలిచిందని కరస్పాండెంట్ తేతలి సంజీవరెడ్డి అన్నారు. వెలగలేరులో సంఘమిత్ర స్కూల్ విద్యార్థిని సిహెచ్ లక్ష్మీ 524 మార్కులు సాధించిందని కరస్పాండెంట్ టివిహెచ్ సుందరాచారి అన్నారు. మార్టేరు వివేకానంద స్కూల్ విద్యార్థిని 552 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ కోనాల శ్రీనివాసరెడ్డి అన్నారు. నెగ్గిపూడి గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.మోహన్‌సాయి రఘురాం 505 మార్కులు సాధించినట్లు సిహెచ్ వి.వి.సత్యవతి తెలిపారు.

ఇల్లా అక్షిత

పెనుమంట్ర విద్యార్థిని హారికకు ప్రథమస్థానం

ప్రజాశక్తి - పెనుమంట్ర

పది పరీక్ష ఫలితాల్లో పెనుమంట్ర హైస్కూల్ విద్యార్థిని గోవిందరాజు హారిక 576 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంఇఒ డి.శారదాజ్యోత్స్న, హెచ్ఎం కె.సాయి సూర్యనారాయణరావు తెలిపారు. మామిడూరు హైస్కూల్ విద్యార్థిని వివిఎస్ఎల్ కామాక్షి 544 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం నూర్జహన్ తెలిపారు. జుత్తిగ హైస్కూల్ విద్యార్థిని బిందె దివ్యశ్రీ 542 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం ఆర్.మణి భారతి తెలిపారు. మార్టేరు ఎస్‌విజిహెచ్ హైస్కూల్ విద్యార్థి పోసాని సత్య వెంకట లోకేష్ 535 మార్కులు సాధించినట్లు హెచ్ఎం సిహెచ్ శివజ్యోతి తెలిపారు. పోలమూరు హైస్కూల్ విద్యార్థి జొన్నాడ లక్ష్మి సత్యశ్రీ 535 మార్కులు సాధించినట్లు హెచ్ఎం బండి ఆంజనేయులు తెలిపారు. మార్టేరు బసంతి దేవీ బాలికల హైస్కూల్ విద్యార్థిని ఆడారి యశస్విని 495 మార్కులు సాధించినట్లు ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎవిటి గణపతి చెప్పారు. ఆలమూరు హైస్కూల్ విద్యార్థి కేత చాందిని 475 మార్కులు సాధించినట్లు హెచ్ఎం వి.అనంతలక్ష్మి తెలిపారు. మొత్తంగా మండలంలో 508 విద్యార్థులకు 282 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ శారద జ్యోత్స్న అన్నారు.

గోవిందరాజు హారిక

గూడెం విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పది ఫలితాల్లో టిఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై.చరణ్‌తేజ్ 572 మార్కులతో ప్రథమ స్థానంలో, ఐ.ప్రకాష్ 556 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు వైఎస్ఆర్.మూర్తి తెలిపారు. మొత్తం 184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 88 మంది విద్యార్థులు పాసయ్యారని తెలిపారు. పెదతాడేపల్లి బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన గద్దల బాబీ 557 మార్కులతో ప్రథమ స్థానం, కె.కార్తీక్, అయినపర్తి.వెంకట్ 556 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. మొత్తం 89 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 24 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారన్నారు.

వై.చరణ్‌తేజ్

బాలికలదే హవా

ప్రజాశక్తి - గణపవరం

పది పరీక్ష ఫలితాల్లో గణపవరం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు 62 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హైస్కూల్ హెచ్ఎం అనురాధ చెప్పారు. 79 మంది పరీక్షలకు హాజరు కాగా 49 మంది పాస్ అయినట్లు చెప్పారు. పిప్పర జిల్లా పరిషత్ హైస్కూల్లో 155 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 152 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం తెలిపారు. 519 మార్కులతో పి.జశ్వంత్ స్కూల్ ఫస్ట్‌గా నిలిచారని చెప్పారు. కాశిపాడు హైస్కూల్లో 38 మంది విద్యార్థులకు గాను 21 మంది ఉత్తీర్ణత సాధించారు. 461 మార్కులతో కె.మీనాక్షి స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది.

పది ఫలితాల్లో యామినికి ప్రథమస్థానం

ప్రజాశక్తి - గణపవరం

పది పరీక్ష ఫలితాల్లో గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికల పాఠశాల విద్యార్థిని యక్షిత యామిని 600 మార్కులకు 575 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు స్కూల్ హెచ్ఎం ఎ.అనురాధ శనివారం చెప్పారు. ప్రథమ స్థానం సాధించిన యామినిని ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

యక్షిత యామిని

పోడూరులో 51 శాతం ఉత్తీర్ణత

పోడూరు:పది పరీక్ష ఫలితాల్లో మండలంలో 494 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 251 మంది మాత్రమే పాస్ అయ్యి 51 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పెనుమదం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి డి.దినేష్ 568 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. శ్రీకర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని కె.మనోజ్ఞసాయి 567 మార్కులతో ద్వితీయ స్థానం, జెడ్‌పి హైస్కూల్ కవిటం విద్యార్థిని వి.మోహన ప్రియ 562 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల నుండి 489 మందికి 246 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రెండు ప్రయివేట్ స్కూల్స్ నుండి ఐదుగురు విద్యార్థులు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.

డి.దినేష్

మెరుగైన ఫలితాల సాధన

ఎంఇఒ కెవిఎస్.వి.వీరమల్లేశ్వరి, ఎంఇఒ

గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల మెరుగైన ఫలితాలు వచ్చాయి. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. పరీక్షల్లో తప్పిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తాం.

కె.మనోజ్ఞసాయి

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా

దొంగ దినేష్ మండల టాపర్

నాన్న దొంగ సత్యనారాయణ వ్యవసాయం చేస్తూ నన్ను చదివించారు. రోజూ స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూ ప్రత్యేక క్లాసులకు హాజరవుతూ తెలియని విషయాలను తెలుసుకున్నాను. మంచి మార్కులు సాధించాను. ఇంకా బాగా చదువుకుని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడమే నా లక్ష్యం.

మోహన ప్రియ

పదిలో కాళ్ల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - కాళ్ల

మండల పరిధిలోని తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు మొత్తం 630 మందికి గాను 399 మంది విద్యార్థులు పదిలో ఉత్తీర్ణులయ్యారని, 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ ఎ. రవీంద్ర శనివారం తెలిపారు. కాళ్ల హైస్కూల్ విద్యార్థినులు ముత్యం సౌజన్య మనోహరి 572 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. 567 మార్కులతో కొప్పర్తి స్నేహశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఎంఇఒ తెలిపారు. కాళ్ల హైస్కూల్ విద్యార్థులు 85 మంది పరీక్షలు రాయగా 56 మంది పాసయ్యారని హెచ్ఎం కె.నిర్మలాదేవి తెలిపారు. 572 మార్కులు ముత్యం సౌజన్య మనోహరి సాధించిందని ఆమె తెలిపారు. మాలవానితిప్ప హైస్కూలో 27 మందికి 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు తెలిపారు. ఎన్.సృజన 490 మార్కులు సాధించింది. దొడ్డనపూడి హైస్కూల్ విద్యార్థులు 50 మంది పరీక్ష రాయగా 39 మంది పాసయ్యారని, ఆరేటి అఖిల 520 మార్కులు సాధించిందని

ముత్యం సౌజన్య మనోహరి

కొప్పర్తి స్నేహశ్రీ

ప్రధానోపాధ్యాయిని ఆర్.ఇందిర తెలిపారు. సీసలి హైస్కూల్ విద్యార్థులు 72 మంది పరీక్ష రాయగా 50 మంది పాసయ్యారని, తోట మేఘన అంజలీదేవి 555 మార్కులు సాధించిందని ప్రధానోపాధ్యాయులు పాలా యేసుదాసు తెలిపారు. ఏలూరుపాడు హైస్కూల్ విద్యార్థులు 62 మంది పరీక్షరాయగా 35 మంది పాసయ్యారని, ఎ.సన్నిబాబు 510 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడని హెచ్ఎం వేగేశ్న అనురాధ తెలిపారు. కోపల్లె హైస్కూల్ విద్యార్థులు 97 మంది పరీక్షలు రాయగా 69 మంది పాసయ్యారని, 493 మార్కులు లంకా మహాలక్ష్మి, ఎంఆర్ఎస్ఎస్.శివాని సాధించారని ప్రధానోపాధ్యాయులు కె.సత్యనారాయణమూర్తి తెలిపారు. బొండాడ హైస్కూల్ విద్యార్థులు 87 మంది పరీక్షలు రాయగా 51 మంది పాసయ్యారని హెచ్ఎం గాదిరాజు సుధారాణి తెలిపారు. సిహెచ్.పూజ కనక లీలా 496, ఎం.భువన కీర్తి 492, జి.దివ్య కృప 489 మార్కులు సాధించారు. జువ్వలపాలెం హైస్కూల్ విద్యార్థులు 41 మంది పరీక్షలు రాయగా 13 మంది పాసయ్యారని, ఎ.లోకేశ్వరి 464 మార్కులు సాధించిందని ప్రధానోపాధ్యాయులు ఎంవి త్రినాధులు తెలిపారు. కలవపూడి హైస్కూల్ విద్యార్థులు 56 పరీక్షలు రాయగా 27 మంది పాసయ్యారని ప్రధానోపాధ్యాయుడు గాదిరాజు రామకష్ణంరాజు తెలిపారు. కలవపూడి హైస్కూల్ విద్యార్థి భార్గవి 445 మార్కులు సాధించింది. ఏలూరుపాడు జ్ఞానానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 42 మంది పరీక్షలు రాయగా 33 మంది పాసయ్యారు. కెవికెరాజ్ విదా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 11 మంది పరీక్షలు రాయగా 10 మంది పాసయ్యారు. 91 శాతం ఉత్తీర్ణత సాధించారు.

రూట్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - తణుకురూరల్

పది ఫలితాల్లో రూట్స్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి విజయకేతనం ఎగురవేశారని స్కూల్ ప్రిన్సిపల్ ఎల్‌కె.త్రిపాఠి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 162 మంది విద్యార్థుల్లో ఎ.రమ్యశ్రీ 588 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. పి.నాగలక్ష్మీదుర్గ 586, ఆర్‌కెవిఎల్ భువనేశ్వరి 585, ఎం.హరిణి, బి.భువనేష్‌చౌదరి 584, సిహెచ్ దివ్య దర్శిత 581, ఎన్.తరుణిమశ్రీ 580 మార్కులు సాధించగా, 94 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపల్ కెత్రిపాఠి మాట్లాడుతూ అనుభవం, అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, బట్టీ విధానంతో కాకుండా అవగాహనతో కూడిన విద్యనందించడం వల్ల ఇంతటి ఘనవిజయం రూట్స్‌కు సాధ్యమైందన్నారు. టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను సంస్థ డైరెక్టర్స్ సత్కరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సంస్థ డైరెక్టర్స్ ఎల్‌కె.త్రిపాఠి, బి.విద్యాకాంత్, ఎన్.సుధాకరవర్మ అభినందనలు తెలిపారు.

రూట్స్ విద్యార్థులను అభినందిస్తున్న సంస్థ డైరెక్టర్లు

ఆదిత్య విజయకేతనం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జి.తన్విశ్రీ 591 మార్కులతో ప్రథమ స్థానంలో, 588 మార్కులతో షేక్ అమీన ద్వితీయ స్థానంలో, 580 మార్కులతో కె.లిఖిత తృతీయ స్థానంలో నిలిచారని ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ వాసుదేవర తెలిపారు. మొత్తం 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

జి.తన్విశ్రీ

పెనుగొండ విద్యార్థుల హవా

ప్రజాశక్తి - పెనుగొండ

పదో తరగతి ఫలితాల్లో అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని వై.పద్మ 542 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, ఎస్‌కెవిఆర్ హైస్కూల్ కె.విజయలక్ష్మి 539 మార్కులతో ద్వితీయ స్థానం, పాలపర్తి సుజన 522 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. చైతన్య స్కూల్ విద్యార్థిని ఎస్.కీర్తి శ్రీజ 594 మార్కులు, ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని పి.జయశ్రీ 590 మార్కులు సాధించారు. భాష్యం ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని టిహెచ్ఎన్ఎస్ చందన 576 సాధించిందని ఎంఇఒ సుభాకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 40 శాతం, ప్రయివేటు పాఠశాలల్లో 88 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

వై.పద్మ

మండలంలో ఫస్ట్ విస్సాకోడేరు

మొదటి స్థానంలో నిలిచిన లత నాగశ్రీ

ప్రజాశక్తి - పాలకోడేరు

పది పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల్లో విస్సాకోడేరు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో 11 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా దానిలో విస్సాకోడేరు పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన పి.లత నాగశ్రీ 567 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే టి.శ్రీ అఖిల 536, ఎవైఎల్.ప్రసన్న 523 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మొత్తం 80 మంది పరీక్షలు రాయగా 41 మంది ఉత్తీర్ణత సాధించారు. విస్సాకోడేరు మండలంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులను గ్రామ సర్పంచి బోల్ల శ్రీనివాస్ గ్రామ పెద్దలు అభినందించారు.

పి.లతనాగశ్రీ

పది ఫలితాల్లో 71.3 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పది పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి 953 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 680 విద్యార్థులు పాసై 71.3 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి బి.వినాయకరావు అన్నారు. అలాగే ప్రయివేటు పాఠశాలల నుండి 312 విద్యార్థులు పరీక్ష రాయగా 297 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వారిలో దిరుసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి కునుకు భువనేశ్వరి అత్యధికంగా 568 మార్కులు సాధించిందని తెలిపారు.

గూడెం మాంటిస్సోరీ విజయదుందుభి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పది ఫలితాల్లో 518 మార్కులతో వేముల సత్యప్రదీప్ ప్రథమ స్థానంలో, 483 మార్కులతో కె.మణికంఠ ద్వితీయ స్థానంలో, ఎన్.కరుణ 454 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని మాంటిస్సోరీ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎంఎల్ఎస్ఎన్.రెడ్డి తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ అభినందించారు.

వేముల సత్యప్రదీప్

బండి ముత్యాలమ్మ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మొగల్తూరు

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో బండి ముత్యాలమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం.బాలనాగమణి తెలిపారు. వినుకొండ అనువర్ధిత 572 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో, మారుబోయిన సాయికిరణ్ 560 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారని తెలిపారు. పరీక్షలకు 110 మంది విద్యార్థులు హాజరు కాగా 70 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

వి.అనువర్ధిత

ఎం.సాయికిరణ్

మండలంలో 60 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని గ్రామాల్లో 15 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల నుండి 60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఇన్‌ఛార్జి ఎంఇఒ పుష్పరాజ్యం తెలిపారు. ఇటీవల నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 15 పాఠశాలల నుండి 765 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. 459 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు.

పదిలో ఉండి విద్యార్థుల హవా

ప్రజాశక్తి - ఉండి

పది పరీక్షా ఫలితాల్లో మండలంలో శశి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని కందికట్ల మేఘన 583 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, యండగండి చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని పోతిరెడ్డి లోహిత వెంకట సత్య శిరీష 580 మార్కులతో ద్వితీయ స్థానం, ఇండియన్ డిజిటల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి తూరాడ సంతోష్ 577 తృతీయ స్థానం సాధించారని ఎంఇఒ ఎ.రవీంద్ర తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత 60 శాతం ఉండగా, ప్రయివేట్ విద్యా సంస్థల ఉత్తీర్ణత 92 శాతం ఉందన్నారు. ఉండి శశి హైస్కూల్ నుంచి 27 మందికి 26 మంది విద్యార్థులు, యండగండి చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుంచి 61 మందికి 54 మంది, ఇండియన్ డిజిటల్ స్కూల్ నుంచి 45 మంది విద్యార్థులకు 42 మంది, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి ఆరుగురికి ఆరుగురు ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉండి హైస్కూల్లో 152 విద్యార్థులకు 81 మంది, ఎన్ఆర్‌పి అగ్రహారం హైస్కూల్లో 41 మందికి 22 మంది, కోలమూరు హైస్కూల్లో 31 మందికి 17 మంది, ఉప్పులూరు హైస్కూల్లో 48 మందికి 28 మంది, మహాదేవపట్నం హైస్కూల్లో 85 మందికి 53 మంది, ఉనుదుర్రు హైస్కూల్లో 11 మందికి 10 మంది, చెరుకువాడ హైస్కూల్లో 76 మందికి 53 మంది, యండగండి హైస్కూల్లో 63 మందికి 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలలో 507 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 305 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 60 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే ప్రయివేటు విద్యా సంస్థల్లో 139 మంది విద్యార్థులకు 128 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో యండగండి హైస్కూల్ విద్యారిని ఎ.మేరీరత్నం 554 మార్కులు సాధించిందని తెలిపారు.

టి.సంతోష్

కందికట్ల మేఘన

పి.లోహిత

ఆకివీడులో బాలికలదే హవా

ప్రజాశక్తి - ఆకివీడు

ఈ సంవత్సరం కూడా బాలికలే హవా చూపారు. మండలలో ప్రథమ స్థానం నారాయణ సాధించగా, ద్వితీయ స్థానం ఆదిత్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని వాసా చాతుర్య సాధించింది. మొత్తం మండలంలో ఎనిమిది ఉన్నత పాఠశాలల నుండి 875 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 436 మంది బాలికలు కాగా 318 మంది పాసయ్యారు. 439 మంది బాలురకు 266 మంది పాసయ్యారు. మండలంలో 584 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం 64 శాతం రాగా ఈ సంవత్సరం 67 శాతం ఫలితాలు వచ్చాయని ఎంఇఒ ఆర్.రవీందర్ తెలిపారు. ఆదిత్య పాఠశాల విద్యార్థి వాసా చతుర్య 586 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించగా, తృతీయ స్థానం రెండు పాఠశాలలకు దక్కింది. 580 మార్కులతో ఆదిత్య విద్యార్థి ఎస్.చైతన్య సూర్యప్రకాష్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి పార్థి, సిహెచ్‌విఎస్ఎస్.వంశీకృష్ణ సంయుక్తంగా తృతీయ స్థానం సాధించారు. చినకాపవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి అల్లు ఓం శ్రీసాయి స్వప్న 579 మార్కులతో నాలుగో స్థానం సాధించింది. స్వప్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది.

వాసా చాతుర్య

సాయి స్వప్న

ఎస్‌విఎస్ విజయకేతనం

తణుకు:పది ఫలితాల్లో ఎస్‌విఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ డి.కేశవరావు తెలిపారు. ఎ.మానస శ్రీసత్యసాయిని 600 మార్కులకు గాను 564 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని తెలిపారు. 500 మార్కులకు పైగా ఎనిమిది మంది విద్యార్థులు సాధించారని, 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు కెఎన్‌వి.రామకుమార్, ఎం.సూరిబాబు, ఎం.నాగమణి, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

శశి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - తణుకు

ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ శనివారం తెలిపారు. 600 మార్కులకు ఆచంట నాగ హిమప్రియ 590, జంగా అజయ్ కుమార్ 590 మార్కులతో స్కూల్ టాపర్స్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. కొవ్వూరి లక్ష్మి శ్రీవల్లి 589, దొడ్డి జోష్ నాగ వెంకట సాయి 588, బొడ్డు ఇషా శాన్వి 588, పి.వెంకట పవన్ 587, ఎ.శరణ్య 586, ఆర్‌వై దుర్గాలక్ష్మి 586 మార్కులు సాధించినట్లు తెలిపారు. 590కి పైగా ఇద్దరు, 585కి పైగా ఎనిమిది మంది, 580కి పైగా 18 మంది, 570కి పైగా 45 మంది, 560కి పైగా 66 మంది, 550కి పైగా 89 మంది, 500కి పైగా 172 మంది సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సంస్థ వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేక క్రాంతి సుధ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదెళ్ల ప్రసాద్, తణుకు శశి క్యాంపస్ ఇన్‌ఛార్జి నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు.

In the Court of the Hon'ble Additional Judicial of 1st Class Magistrate, Tadepalligudem

C.C. 103/22

Between:

1. Sri Koneru Vidyadhara Rao
...Petitioner/ Complaint

AND

1. Smt Pilli @ Bethala Uma Devi
...Respondent/ Accused

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు/ Accuses అయిన Smt Bethala @ Umadevi, W/o. B.Koteswara Rao, Hindu, Female, age 58, Plot No. 201, M.D.R. Apartment, M.D.R Constructions, Chennakesavula Rangarao Veedhi, Sanivarapu peta, Gavaravaram, Eluru - 534003, A.P. అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 11-05-2023న వాయిదా అయి వున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

MAKA SRINIVASA RAO
ఏలూరు Advocate, Tadepalligudem
ది.06-5-23 Cell: 9848027863

మహారాజశ్రీ భీమవరం IIIrd Additional District and Sessions జడ్జి వారి కోర్టులో

I.A. No. 491/2021 in
I.A. No. 884/2018 in
O.S. No. 55/2018

పిటీషనర్లు/వాద్లు:
బాలపాటి ప్రదీప్‌కుమార్, వగైరా
రెస్పాండెంట్లు/ప్రతివాద్లు:
బాలపాటి కరుణమ్మ (died) వగైరా
R-5 Address: దార్ల ప్రభావతి, W/o. సంజీవరావు, క్రిస్టియన్, వయస్సు 60 సం॥లు, వృద్ధాప్యం, R/o. D.No. 2-82, చినపేట, ఏలూరుపాడు, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా, BJCJC.

పై నంబరు I.A. లో మీకు జారీ కావలసిన నోటీసులు చాలా పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపించినప్పటికి మీరు తీసుకొనక Avoid చేసినందున **ది. 12-5-2023వ తేదీన ఉదయం 10 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

PODUGU SRINIVASA RAO
PODUGU ANURADHA
PODUGU SAI HARIKESH
భీమవరం Advocates, Bhimavaram
02-5-2023 Cell: 9849154471

మహారాజశ్రీ భీమవరం IIIrd Additional District and Sessions జడ్జి వారి కోర్టులో

I.A. No. 488/2021 in
O.S. No. 55/2018

పిటీషనర్లు/వాద్లు:
బాలపాటి ప్రదీప్‌కుమార్, వగైరా
రెస్పాండెంట్లు/ప్రతివాద్లు:
బాలపాటి కరుణమ్మ (died) వగైరా
R-5 Address: దార్ల ప్రభావతి, W/o. సంజీవరావు, క్రిస్టియన్, వయస్సు 60 సం॥లు, వృద్ధాప్యం, R/o. D.No. 2-82, చినపేట, ఏలూరుపాడు, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా, BJCJC.

పై నంబరు I.A. లో మీకు జారీ కావలసిన నోటీసులు చాలా పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపించినప్పటికి మీరు తీసుకొనక Avoid చేసినందున **ది. 12-5-2023వ తేదీన ఉదయం 10 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

PODUGU SRINIVASA RAO
PODUGU ANURADHA
PODUGU SAI HARIKESH
భీమవరం Advocates, Bhimavaram
02-5-2023 Cell: 9849154471

మహారాజశ్రీ భీమవరం IInd Additional District and Sessions జడ్జి వారి కోర్టులో

I.A. No. 494/2021 in
I.A. No. 885/2018 in
O.S. No. 55/2018

పిటీషనర్లు/వాద్లు:
బాలపాటి ప్రదీప్‌కుమార్, వగైరా
రెస్పాండెంట్లు/ప్రతివాద్లు:
బాలపాటి కరుణమ్మ (died) వగైరా
R-5 Address: దార్ల ప్రభావతి, W/o. సంజీవరావు, క్రిస్టియన్, వయస్సు 60 సం॥లు, వృద్ధాప్యం, R/o. D.No. 2-82, చినపేట, ఏలూరుపాడు, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా, BJCJC.

పై నంబరు I.A. లో మీకు జారీ కావలసిన నోటీసులు చాలా పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపించినప్పటికి మీరు తీసుకొనక Avoid చేసినందున **ది. 12-5-2023వ తేదీన ఉదయం 10 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

PODUGU SRINIVASA RAO
PODUGU ANURADHA
PODUGU SAI HARIKESH
భీమవరం Advocates, Bhimavaram
02-5-2023 Cell: 9849154471

దస్తావేజులు పోయినవి

ప్రస్తుతం ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, వేగివాడ కాపురస్తులైన నిమ్మాది అశోక్, S/o. సూరిరావు అను నాకు పెదవేగి మండలం, వేగివాడ గ్రామ పరిధిలో డాక్యుమెంట్ నెం. 1069/2014, దీని లింక్ డాక్యుమెంట్ నెం. 1367/2008 అను నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు ది. 15-03-2023వ తేదీన నేను ఇల్లు మారుతున్న సమయంలో ఎక్కడో పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1367/2008 దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

నిమ్మాది అశోక్, S/o. సూరిరావు
వేగివాడ, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా
సెల్: 9948543177

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 73-82/CMDF-Grant, GGMP-Grant, GGMP-Mpl. Funds & General / 2023-24, Dated. 5-5-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Construction of Multipurpose Community Halls, Renovation of URDU Ghar, Shadi Khana, Desilting of Drain, Supply Delivery Commissioning and Testing of Decorative Poles with Luminaries, Construction of Toilets, Construction of CC Road and Drain at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **10** with an amount of Rs. **102.41** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 09-05-2023. Last date of receipt of tenders is 15-05-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం **సెల్: 94900 99190**

పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం **సెల్: 83339 88814**